01ATP06_01ATP06.qxd 06-01-2024 PM 11:18 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 07 జనవరి 2024 పేజీలు : 04

గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

గవర్నర్‌ను కలుసుకున్న కలెక్టర్, ఎస్‌పి

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 09:00 గంటలకు జిల్లా సరిహద్దు ప్రాంతమైన రక్ష అకాడమీ నందు జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం గవర్నర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఉషశ్రీకి అపూర్వ స్వాగతం

- స్థానం మారిన విజయం మాదే - అందరినీ కలుపుకుని ముందుకెళ్దాం
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

యాపిల్ పండ్ల గజమాలతో ఉషశ్రీ చరణ్

పెనుకొండ, జనవరి 6 ప్రభాతవార్త

స్థానం మారిన విజయం మాదే అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. పెనుకొండ సమన్వయకర్తగా ఎంపికై వనివారం మొదటిసారిగా నియోజకవర్గంలోకి అడుగుతున్న సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. అమ్మవారి పల్లి వద్ద దాదాపు 500 వాహనాలతో ర్యాలీగా వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ద చెరువు కట్ట ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ వాహన ర్యాలీతో పెనుకొండ పట్టణంలోకి ప్రవేశించారు. ప్రత్యేక అలంకరణలో డప్పులు వాయిస్తూ మంత్రికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. దర్గా కూడలిలో వైఎస్ఆర్‌సిపి నాయకులు జయశంకర్‌రెడ్డి (వైశాలి జయప్ప) యాపిల్ పండ్లతో తయారు చేసిన భారీ గజమాలను క్రేన్ సహాయంతో మంత్రికి అలంకరించారు. అనంతరం బాబయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వర్గాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకెళ్దామన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నారాయణతో కలిసి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంగా ఉన్నారని, అభివృద్ధి సంక్షేమం సమపాళ్లుగా చేపడుతున్నారని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి విజయ ఢంకా మోగించి మరోసారి అధికారం చేపడుతుందన్నారు. పెనుకొండ కొండపైకి

మిగతా 2లో...

భావి భారత నిర్మాతలుగా విద్యార్థులు ఎదగాలి

- దేశ ప్రయోజనానికి సాంకేతికతను అందించండి - జెఎన్‌టియు 13వ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- బంగారు పతకాలు గవర్నర్ చేతులు మీదుగా అందుకున్న విద్యార్థులు - ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్, బాల వీరా రెడ్డికి డాక్టరేట్‌ను అందిస్తున్న గవర్నర్, గోల్డ్ మెడల్, పట్టాలను విద్యార్థులకు అందిస్తున్న గవర్నర్

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త

భావి భారత నిర్మాతలుగా నేటి యువత ఎదగాలని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు సూచించారు. జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవ వేడుకలు జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఛాన్స్‌లర్ హోదాలో హాజరయ్యారు. స్నాతకోత్సవానికి ఛాన్స్‌లర్ హోదాలో హాజరైన గవర్నర్‌కు విసి రంగ జనార్దన్‌తో పాలక వర్గ సభ్యులు, డైరెక్టర్లు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి వేదికపైకి తీసుకొచ్చారు. ఛాన్స్‌లర్‌తోపాటు ముఖ్య వక్తగా ఢిల్లీ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొ.సత్యనారాయణరాజు, గౌరవ డాక్టరేట్ పొందిన విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ విసి బాల వీరారెడ్డిలు హాజరయ్యారు. జెఎన్‌టియుఏ విసి రంగ జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో విశ్వవిద్యాలయం మైలురాయి వంటిదని అలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని ఇస్తోందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఉన్నత స్థాయికి చేరవచ్చునని, గతంలో సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఎదిగిన వారు ఉన్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని తల్లిదండ్రుల కలలను సాకారం

మిగతా 2లో...

రాష్ట్రంలో ఎటు చూసినా టిడిపి గాలి వీస్తోంది

- ప్రజలు ఈ ప్రభుత్వంపై విసిగిపోయారు - మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

మరో నాలుగు నెలల్లో ప్రజలు మెచ్చే ప్రభుత్వం రాబోతోందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నాలుగేళ్ల 9 నెలలపాటు ప్రజలు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ బిసి నాయకులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నోప్రభుత్వాలని చూశాం కానీ ప్రజలను బాధించిన ఇలాంటి ప్రభుత్వాలను ఎప్పుడూ చూడలేదన్నారు. ఆ వర్గం ఈ వర్గం అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనలో కష్టాలు అనుభవించారన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను సైతం నాశనం చేసే విధంగా జగన్‌పాలన సాగిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేపట్టిన రా..కదలిరా.. సభల ద్వారా ఆ సభలకు వస్తున్న అశేష జనవాహినిని చూసి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదలిపోతున్నాయని పరిటాల సునీత అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టడమే కాకుండా ఆయనపై వైసీపీ నాయకులు చేసిన దూషణల పట్ల ప్రజలు ఎంతో ఆగ్రహంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా బిసి వర్గాలు ఈ పాలనలో ఎక్కువగా హింసకు గురయ్యారని సునీత అభిప్రాయ పడ్డారు. ఆ నియోజకవర్గం.. ఈ నియోజకవర్గం అన్న తేడా లేకుండా అన్ని చోట్ల వైసీపీ వ్యతిరేక గాలి వీస్తోందని, వచ్చే ఎన్నికల్లో వారు 175 సీట్లు గెలవడం క ఆదని అన్ని చోట్ల వారి ఓటమిని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సరిగ్గా మూడు నాలుగు నెలల తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగులకుంట రమణ, కన్వీనర్లు గంతి శ్రీనివాసులు, జింకా సూర్యనారాయణ, పంపు కొండప్ప, రాగే పరశురామ్, రాగే మురలీ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల కుటుంబం రాప్తాడులో రక్తం పారించింది

- వైసీపీ ప్రభుత్వ హయాంలో రాప్తాడులో రక్తం చుక్క పడిందా చెప్పండి
- మరోమారు ఆలోచించండి.. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి

పెన్షన్లను పంపిణీ చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

2019 ఎన్నికల్లో మీ ఓటు వృథా కాలేదు. మీరు వేసిన ఓటు పేరూరు డా్యంకు నీళ్లు తీసుకొచ్చింది. మీరు వేసిన ఓటు ఉచిత బోర్లకు శ్రీకారం చుట్టింది. మీరు వేసిన ఓటు డ్వాక్రా రుణాలను మాఫీ చేసింది. మీరు వేసిన ఓటు 45 నిండిన మహిళలకు అండగా నిలిచింది అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసి పల్లి, కొండాపురం, పేరూరు, నసనకోట, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి గ్రామాల్లో శనివారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 2014-2019 వరకు నన్ను రామగిరి మండలంలోకి రానియ్యలేదు. ఎన్నిసార్లురావాలనుకున్నా ఎన్.ఎస్ గేటు వద్దే పోలీసులు ఆపేసేవారు. రామగిరి మండలంలోకి నువ్వు రాకూడదని చెప్పారు. ఎస్‌పిని క లిసినా, కలెక్టర్‌ణు కలిసినా ఉపయోగం లేకుండా పోయింది. దాని పర్యవసనం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తెలిసొచ్చింది. వారు నన్ను ఈ మండలానికి రానీయకపోయిందొచ్చు కానీ మీ గుండెల్లో నుంచి నన్ను తీసేయలేకపోయారు అని ఎమ్మెల్యే వెల్లడించారు. మీ బిడ్డ తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి రామగిరి మండలంలో మొదలు పెట్టిన ఉచిత బోర్లు అనేది శాసనమైన రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతోంది. పాదయాత్రలో జిల్లాకు రాప్తాడు నియోజకవర్గానికి వచ్చిన సమయంలో

మిగతా 2లో...

హనుమాన్ ఏకశిల విగ్రహ నమూనా ఆవిష్కరణ

-అందరూ సహకరించాలన్న దాత వై.సి చంద్రశేఖర్

విగ్రహం నమూనా ఇదే

హిందూపురం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త

హిందూపురం ప్రసిద్ధి చెందిన శ్రీసూగూరు ఆంజనేయస్వామి ముందు వున్న ఆలయం మైదానంలో బేస్మెంట్ నుండి 45 అడుగుల ఎత్తైన భారీ ఏకశిలా హనుమాన్ విగ్రహం ఏర్పాటు పనులు ప్రారంభమైన సందర్భంగా విగ్రహం నమూనాను దాత వై.సి చంద్రశేఖర్ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి మహిళలు, చిన్నారులు సామూహికంగా హనుమాన్ చాలీసా పఠనం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం వై.సి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏకశిల శిల్పంగా మలిచే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని 8 నెలల్లో పూర్తి కావచ్చని భావిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. హిందూపురం ప్రాంతంలో దాతలకు కొరతలేదని విరివిగా ముందుకు వచ్చి విగ్రహం తయారీకి తమవంతు సహకరం అందించారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసి కార్తీక్, రాయల్ గోపాల్, కిషోర్, సూర్యనారాయణ, వైటిపి శ్రీనివాసులు, టికె బాబు, ఆదర్శకుమార్, పార్థసారథి పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న విగ్రహదాత వైసి చంద్రశేఖర్

కాపు కోపం చల్లారినట్లేనా..?

- మనసు మార్చుకున్నారా..?
- మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి
- బ్రహ్మసముద్రం మండలంలో పర్యటన

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైఎస్ఆర్‌సిపి అధిష్టానంపై కోపం చల్లారిందా..? నిర్ణయాన్ని మార్చుకున్నాడా..? పార్టీ అధిష్టానం కాపు కోపాన్ని చల్లార్చి ఎందుకు రంగంలో దిగిందా అన్నది సస్పెన్స్‌గా ఉంది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శనివారం జిల్లా పర్యటనలో మౌనం దాల్చడం, పాత్రికేయులతో మాట్లాడకపోవడం, పాత్రికేయులు అడిగినా నోరు విప్పుకోవడం విశేషంగా చెప్పొచ్చు. ఈ మౌనం వెనుక ఏమైనా కారణం ఉందా.. లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం రోజు రాయదుర్గం టికెట్ కోసం తాడేపల్లిలో సిఎం నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పడిగాపులు కాశారు. అయితే తనకు టికెట్ ఇవ్వమని చెప్పారని, సీఎం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పదవికి వైసీపీకి రాజీమానా చేస్తున్నానని, కళ్యాణదుర్గం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని ఎమ్మెల్యే కాపు తీవ్ర అసంతృప్తితో రగిలిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి తాడేపల్లి నుంచి బళ్లారికి కుటుంబ సభ్యులతో కలిసి కాపు రామచంద్రారెడ్డి చేరుకున్నట్లు సమాచారం. శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం కపటలింగంపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి కాపు రామచంద్రారెడ్డి ఆంజినేయస్వామిని దర్శించుకున్నాడు. కాపు సతీమణి కాపు భారతికుమారుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడంతో జడ్పిటిసి ప్రభావతి, సింగిల్ విండో అధ్యక్షులు రామాంజినేయులు తదితర వైసీపీ నాయకులు ఆ కార్యక్రమంలో పాల్గొనట్లు తెలిసింది. కపటనలింగంపల్లి గ్రామంలోకానీ, ఇతర చోట్లకాని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడకుండా మౌనం దాల్చడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా రాయదుర్గం టికెట్ రేస్‌లో ఉన్న ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి గత కొన్ని రోజులుగా తాడేపల్లిలో తమ మద్దతు దారులతో కలిసి తిష్ట వేశారు. రాయదుర్గం టికెట్ మెట్టుకే ఇవ్వాలని వైసీపీ అధిష్టాన వర్గం నిర్ణయించినప్పటికీ అధికారికంగా ప్రకటించడంలో జాప్యం చేసింది. శుక్రవారం సాయంత్రం మెట్టు గోవిందరెడ్డి కూడా తాడేపల్లి నుంచి బెంగుళూరు వచ్చినట్లు సమాచారం. పార్టీ అ ధిష్టాన వర్గం ప్రకటన కోసం మెట్టు, ఆయన మ ద్దతు దారులు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని గుమ్మఘట్టలో జరిగిన ఆంజినేయస్వామి రథోత్సవంలో ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి తమ మద్దతు దారులతో పాల్గొనడం గమనించ దగ్గ వషయం.

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ గూటికి కడపల..?

- వైఎస్ఆర్‌సిపిని నమ్ముకున్నా ఫలితమేదీ..
- దివంగత నేత రాజశేఖరుడికి సమకాలికుడిగా గుర్తింపు
- షర్మిల పిసిసి పగ్గాలు చేపట్టగానే పార్టీలోకి చేరడానికి రంగం సిద్ధం..!

మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

రాజకీయ చరిత్ర ఉన్న వ్యక్తిగా తరతరాలుగా రాణిస్తున్న వారి అభివృద్ధికి ఏ మాత్రం ప్రోత్సాహం ఇవ్వకపోవడంతో ఆ వ్యక్తి అధికార వైసీపీని వీడి మరో పార్టీలోకి వెళ్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మేనమామ, తండ్రితోపాటు, కొడుకు కూడా ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేసి ప్రజల్లో మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే అధికార వైసీపీ ఆ వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పార్టీని వీడుతారన్న ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేగా ఇటు పుట్టపర్తి, కదిరి నియోజకవర్గం ప్రజలకు సుపరిచితుడిగా మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి, ఇతను రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక కాంగ్రెస్ పార్టీని వీడి వైఎస్ఆర్‌సిపి ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో, ముఖ్య నేతల సమక్షంలో పార్టీలో చేరారు. అప్పట్లో జగన్‌తోపాటు ముఖ్య నేతలు కూడా హామీలు ఇచ్చారు కానీ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాల కాలం పూర్తి అవుతున్నా ఇంత వరకు అతని గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఇంక ఎన్నాళ్లు పార్టీలో ఉన్నా గుర్తింపు ఉండదని కడపల వర్గీయులు

మిగతా 2లో...

వైసీపీ దుర్మార్గపు పాలనకు
చరమగీతం పాడాలి

- రా..కదలిరా సభకు అనూహ్య స్పందన - బాబు సభలతో కదులుతున్న తాడేపల్లి ప్యాలెస్ పునాదులు
- 2024లో టిడిపి-జనసేన కూటమిదే విజయం - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు జోష్యం

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంగా సాగుతున్న వైసీపీ దుర్మార్గపు పాలనకు రానున్న మూడు నెలల్లో ప్రజలు చరమగీతం పాడబోతున్నట్లు మాజీ మంత్రి అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రజలు, ఉద్యోగులు నరకయాతన అనుభవించారని ఆయన ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కావడానికి ఆయన పార్టీ పెట్టినట్లు ఉన్నాడని ఎద్దేవా చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీలను దారుణంగా మోసం చేసిన ఘనత కూడా జగన్‌కే దక్కుతుందన్నారు. తమ నాయకుడు చంద్రబాబునాయుడు చేపట్టిన రా..కదలిరా సభల ద్వారా ఆ సభలకు వస్తున్న అశేష జనవాహిని చూసి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదిలిపోతున్నాయని కాలవ శ్రీనివాసులు అన్నారు. ఎక్కడ చూసినా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ సమావేశంలో కాల్వ శ్రీనివాసులతోపాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌చౌదరి పాల్గొన్నారు.

మాటిచ్చాడు.. రూ.3వేలు పింఛన్ అందిస్తున్నారు

- ఇచ్చిన ప్రతి మామీని అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దే..
- మేలు చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం..
- అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

గత ఎన్నికల సమయంలో అవ్వాతాతలకు రూ.3వేలు పెన్షన్ ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నేడు రూ.3వేలు పెన్షన్‌ను మీకు అందిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం

మిగతా 2లో...

గుంతలతో దర్శనమిస్తున్న రహదార్లు

డి.హిరేహాళ్ జనవరి 6 ప్రభాతవార్త

గుంతలు పడ్డ రహదారి

మండలంలోని మల్లికేతి గ్రామం నుండి నేమకల్లు, ఉంతకల్లు, గ్రామంలోకి వెళ్ళే ప్రధాన రహదారి గుంతలు పడి కంపచెట్లు పెరిగి అధ్వాన్నంగా మారాయి. ఈ రోడ్లపై ఎద్దుల బండ్లపై కూడా వెళ్ళలేని పరిస్థితులు నెలకున్నాయని గ్రామ రైతులు వాపోతున్నారు. ఈ రహదార్లపై ప్రయాణం నరకంగా మారిందని మోటారు సైకిళ్ళు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయని రిపేర్లకు అధిక సంఖ్యలో డబ్బు వెచ్చిస్తున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాగ్రమం నుండి ఇతర గ్రామాలకు, పొలాలకు వెళ్ళే రహదార్లను అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక సారి సందర్శించి వాటికి మరమ్మతులు కల్పించాలని రైతులు, పలు వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

డిమాండ్లు పరిష్కరిస్తే సమ్మె విరమిస్తాం

డి.హిరేహాళ్ జనవరి 6 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు దర్నా చేస్తున్న అంగన్వాడీలు

డిమాండ్లు పరిష్కరిస్తే సమ్మె ఆపేస్తాం అలా కాదు కూడదు అంటే మా సమ్మె మరింత ఉధృతం చేస్మామని అంగన్వాడి వర్కర్లు, ఆయాల యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు గోవిందమ్మ తెలిపారు. 26వ రోజు సమ్మెలో బాగంగా శనివారం డి.హిరేహాళ్ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు సిఐటీయు నాయకులు నాయకుల లోకేష్, మల్లికార్జునలతో కలసి దర్నా చేపట్టి బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా జీఓ నెం 2 విడదలచేసి ఎస్మా పేరున బెదిరింపులకు గురిచేయడం తగని మా సమ్మెకు వ్యతిరేకంగా విడుదలచేసిన జీఓను తక్షణం రద్దుచేసి మా న్యాయమైన ప్రధాన డిమాండ్లు పరిష్కరిస్తే విధుల్లో చేరుతామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రూప, రాధ, లలిత పాల్గొన్నారు.

ఉరితాళ్లతో నిరసన తెలియజేసిన అంగన్వాడీలు...

బొమ్మనహాళ్, జనవరి 06 ప్రభాతవార్త:

ఉరివేసకుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు...

మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వేతనాలు ఎంతకీ పెంచకపోవడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరిని విమర్శిస్తూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ఉరితాళ్లు బిగించుకొని తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నమ్మి మోసం చేశారని విమర్శించారు. మా డిమాండ్ల పరిష్కరించేంత వరకు పోరాటాలు ఆగవని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు విరాళం... బండి క్రిష్టప్ప..

రాయదుర్గం, జనవరి 06 ప్రభాతవార్త:

విరాళం అందిస్తున్న బండి క్రిష్టప్ప...

రాయదుర్గం మున్సిపాలిటి పరిధిలోని పై తోటలో వెలసిన శ్రీ ఈశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పునరుద్ధరణ పనులకు విరాళం అందించారు. శనివారం పట్టణంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి తన స్వగృహంలో రూ.10,100 విరాళం వితరణ చేశారు. ఈ విరాళం ఆలయ కమిటి సభ్యులు నాయకులు బొమ్మన్న, నాయకుల మూర్తి, మాజీ కౌన్సిలర్ రామాంజినేయులు విరాళం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పునరుద్ధరణ పనులకు అడిగిన తక్షణం లేదనకుండా వాల్మీకి సంక్షేమ సేవా తరుపున విరాళం ఇచ్చినందుకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రకాల పుణ్యకార్యాలకు, అన్నదాన కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణంకు, దేవాలయాల అభివృద్ధి పునరుద్ధరణ పనులకు కుల మత రాజకీయ పార్టీలకతీతంగా విరాళాలు ఇస్తూ అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందడం పూర్వజన్మ సుకృతమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమసేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు తిప్పేస్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టాను సారంగా మట్టి తరలింపు

ఎమ్మెల్యే పేరు చెప్పి పక్కకు తరలించిన నాయకులు

రాయదుర్గం, జనవరి 06 ప్రభాతవార్త:

హనుమంతప్ప కుంటలో మట్టి తరలిస్తున్న జేబిసి, ట్రాక్టర్లు

రాయదుర్గం పట్టణ సమీపంలో హనుమంతప్ప కుంటలో గత 10రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తరలిస్తున్నారు. రెండు జేసిబిలు పెట్టి 20ట్రాక్టర్లతో మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. హనుమంతప్ప కుంట నుండి వయా రైల్వేస్టేషన్, కణేకల్లు రోడ్డు నుండి ట్రాక్టర్ల ద్వారా తరలించినా అధికారులకు కనిపించకపోవడం విడ్డూరం. ఈ మట్టి తరలింపును వార్త ప్రతినిధులు ట్రాక్టర్లను, జేసిబిల డ్రైవర్లను ప్రశ్నిస్తే ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి తరలిసునతన్నట్లు చెబుతున్నారు. అయితే ఎమ్మెల్యే ఇంటి నిర్మాణం వద్ద నాలుగు ట్రాక్టర్లు మట్టి మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన మట్టింతా ఎక్కడికీ తరలించినట్లు? కాంట్రాక్లరైతే ఎమ్మెల్యే పేరు చెప్పుకుని పక్కకు తరలించిన మాట వాస్తవమేనని అంతో ఇంతో సంపాదించుకోవాలని కదా అంటూ నిర్మొహమాటంగా సమాదానం ఇచ్చారు. ఈ విషయాన్ని డిప్యూటి తహసీల్దార్ సురేష్‌బాబును వివరణ కోరగా మట్టి తరలింపు విషయం మా దృష్టికి రాలేదని, విఆర్ఓను పంపించి ఆపేస్తామని సమాదానం ఇచ్చారు.

విశ్వశాంతి కోసం వెంకటరమణునికి పుష్పయాగం..

రాయదుర్గం, జనవరి 06 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న వెంకటరమణ స్వామి...

స్వామివారికి పుష్పాలను తీసుకువస్తున్న మాజీ మంత్రి కాలవ సతీమణి విజయలక్ష్మి.

పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకట రమణస్వామికి దనుర్మాసం సందర్భంగా శనివారం విశ్వశాంతి కోసం పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, పుష్పఅలంకరణ, నైవైద్య పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు స్వామివారికి విశ్వశాంతి, లోక కళ్యాణార్థం మహాపుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ప్రజలందరూ క్షేమంగా ఉండాలంటూ ఈ యాగం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి, సుమలత తదితరులు పాల్గొని స్వామివారి పుష్పయాగానికి పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు గౌనిపాలాక్షిరెడ్డి, కార్యనిర్వాహణాధికారి కె.నరసింహారెడ్డి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

లేపాక్షి పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ టీం

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి జాతీయ పథకాల గురించి వివరించారు. అనంతరం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కిషోర బాలికల హెచ్‌బి శాతాన్ని పరీక్షించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం లేపాక్షి రెండవ సచివాలయాన్ని సందర్శించారు. తరువాత లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ అధికారి కెసికె నాయక్, డిపిఒ నాగరాజు, ఎస్ఒ కళాధర్, ఐడిఎస్‌పి ప్రోగ్రాం అధికారి సుబ్బారావు, ఆరోగ్య కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో లేపాక్షి పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటచిరంజీవి, డాక్టర్ రాజకుమార్‌లతో పాటు వైద్యసిబ ంది పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె పై ఎస్మా ప్రయోగించినా సమ్మె తగ్గేదేలేదు...

రాయదుర్గం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త:

ఒంటికాళ్లతో నిరసన చేస్తున్న అంగన్వాడీలు...

అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించినా సమ్మె విరమించే ప్రసక్తి లేదని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మెలో భాగంగా వారు ఒంటికాలతో నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జివో నెం-2 జారీ తక్షనమే జివోను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని 26వ రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్ట పరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ఈ ప్రభుత్వ నియంతృత్వవైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖతరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూరచట్టాల ద్వారా అణిచివేయాలని చూడడాన్ని ప్రజాతంత్రవాధులందరూ ఖండించాలని కోరారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. తన వైఫల్యాలను కప్పిపుచుకునేందుకు ఎమర్జెన్సీ కాలం నాటి నల్ల చట్టం ఎస్మాను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేదించడంతో పాటు, సమ్మె కాలానికి జితాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మోడి కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నదని, నా అక్కచెల్లెలు అనని మాట్లాడే ప్రభుత్వనేతలు ఎస్మా ద్వారా ఆ అక్కచెల్లెల గొంతు నొక్కాలని చూస్తే పర్యవసానాలు కూడా తీవ్రంగానే ఉంటాయన్నారు. ప్రభుత్వ నియంతృత్వ వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని సమస్యలను పరిస్కారం చేసేదాక మా సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలలో అంగన్వాడీ యునియన్ లీడర్లు, కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలైకు బయల్దేరిన అయ్యప్పస్వాములు

శబరిమలైకు బయల్దేరుతున్న అయ్యప్పస్వామి మాలధారులు

గుడిబండ, జనవరి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అయ్యప్ప మాల ధరించిన దాదాపు 45 మంది స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమలైకు బయల్దేరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వారి క్షేమ ంగా వెళ్లి అయ్యప్పస్వామివారిని దర్శించుకుని రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోమండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఈ నెల 8 నుండి మంత్రి ఆరు రోజుల మకాం

-పంచాయతీల్లో సమీక్షలు

హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హిందూపురం అసెంబ్లీ స్థానంపై వైసిపి రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడి రామచంద్రారెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన క్రమంలో ఆరు రోజుల పాటు పంచాయతీలకు స్వయంగా వెళ్లి పార్టీ సమీక్షలు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ నెల 8 నుండి పర్యటన ప్రారంభం కానుంది. వివరాలను పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు మీడియాకు వెల్లడించారు. 8,9 తేదీల్లో హిందూపురం మండలం, 10,11 తేదీల్లో లేపాక్షి మండలం, 12,13 తేదీల్లో చిలమత్తూరు మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సాదుశెట్టి సంఘం అధ్యక్ష ఎన్నిక చెల్లదు

- 21న సంఘం ఎన్నికలు

హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త

విస్తృత సమావేశ దృశ్యం

అడహక్ కమిటీ వారు ఏకగ్రీవ తీర్మానంగా టిఎస్ మంగేష్‌ను, మరో 6 మందిని అక్రమంగా ఎన్నుకున్నారని ఈ పద్ధతి నచ్చెందికాదని బావించి గౌరవాధ్యక్షులు నంజుండప్ప, అడహక్ కమిటీ అధ్యక్షులు నాగరాజులు పై జరిగిన ఎన్నికలు రద్దు చేస్తూ శనివారం ఏకగ్రీవంగా తీర్మానించారు. తదుపరి ఈ నెల 21వతేదీన ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో టిపి నాగప్ప, జిసి శ్రీధర్, సిటి కేబుల్ వెంకటేష్, సురేష్, నాగప్ప, లక్ష్మీప్రసాద్, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విప్రమల్లై నవనరసింహస్వామికి ప్రత్యేక పూజలు....

రాయదుర్గం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీ విప్రమల్లై నరనరసింహ స్వామికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రామూర్తిస్వామిజి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, జలాబిషేకం, పంచామృతాభిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి, తీర్థప్రసాద నైవేద్యం తదితర పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిటాల కుటుంబం రాప్తాడులో రక్తం పారించింది

కార్యక్రమానికి హాజరైన పించన్‌లబ్ధిదారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు

మొదటిపేజి తరువాయి... వైఎస్ జగనన్నకు ఉచిత బోర్లు అంశాన్ని కొందరు తీసుకెళ్లారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించిన మన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోనూ పెట్టారని గుర్తు చేశారు. ఆ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగనన్న ఆశీస్సులు, మీ అందరి సహకారంతో పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకువచ్చి నిరూపించా అన్నారు. ఇన్నేళ్లుగా పరిటాలకుటుంబానికి ఓటు వేశారో ఏమి చేశారో చెప్పండి, ఎంతసేపు వారి గురించి చెప్పుకోవడం, మా చుట్టూ ఉన్నండి, మా వెనుకాల ఉండండి అని చెబుతున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. ఒకసారి ఆలోచించండి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారు. మరోమారు ఆలోచించండి. సాయం చేసిన జగనన్నకు అండగా నిలవండి, జనాలు ఓట్లు వేసివేసి పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి ఈ రోజు 2 వేల ఎకరాలకు చేరుకుంది. రాప్తాడు నియోజకవర్గాన్ని పరిటాల కుటుంబం టిష్యూ పేపర్‌లా వాడుకుంది. ఇప్పటికే ధర్మవరం టికెట్ కావాలని ధర్నా చేస్తున్నారు. 2026 నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మళ్లీ పెనుకొండకు వెళ్లిపోతారు. రెండుసార్లు నేను ఓడినా నియోజకవర్గం విడిచి పారిపోలేదు. కష్టంలోనూ సుఖంలోనూ మీతోపాటే మీకు తోడుగానే ఉన్నా అన్నారు. అప్పటి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. మైకులు పెట్టుకుంటే చాలా పరిటాలరవి అట్ల చేసినాడు ఇట్ల చేసినాడు అని మాట్లాడతారు, ఆయన చేసిందేమీ లేదు. రక్తం పారించాడు. వాళ్ల హయాంలో దుర్మార్గాలు, దోపిడీలు, హత్యలు, దౌర్జన్యాలు, జరిగాయన్నారు. మన హయాంలో ఎక్కడైనా రకర్తం చుక్క పడిందా..? అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు.

మాటిచ్చాడు.. రూ.3వేలు పింఛన్ అందిస్తున్నారు

పింఛన్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

మొదటిపేజి తరువాయి... పంచాయితీలో శనివారం పింఛన్ల పెంపు మహోత్సవ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎ మ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నఘటన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 98 శాతంపైగా హామీలను కోవిడ్ వంటి విపత్తుఎదురైనా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాధించారన్నారు. గతంలో ఎందరో ముఖ్యమంత్రులు అధికారంలోకి రావడం కోసం ఆచరణలోకి సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించేవారన్నారు. చంద్రబాబునాయుడు వంటి నేత అయితే ఆన్‌లైన్ నుంచి మేనిఫెస్టోను కూడా మాయం చేసేవాడన్నారు. నిజాయితీ నిబద్ధతతో ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా కృషి చేస్తున్న సీఎం జగన్ ప్రజా మన్ననలు పొందుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు రోజుకొక కుట్ర చేస్తున్నాయన్నారు. సీఎం జగన్‌ను ఎ దుర్కొనే ధైర్యం లేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ప్రజలందరికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలుసాద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు నాగేంద్ర, స్రుతి, వైసీపీ యువజనవిభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లెల వేణుగోపాల్, మాజీ సర్పంచు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు రామసుబ్బారెడ్డి, సత్యన్న, ఆది, పంచాయితీ కార్యదర్శి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భావి భారత నిర్మాతలుగా విద్యార్థులు ఎదగాలి

స్నాతకోత్సవానికి హాజరైన ప్రముఖులు విద్యార్థులు

మొదటిపేజి తరువాయి... చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో ఒక కుగ్రామంగా సాంకేతిక రంగం చేదోడుగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉన్నతప్రమాణాలతో జ్ఞాన సంపద, విద్య, వైద్యం, ఆర్థిక అభివృద్ధి, సమకాలిన ప్రగతితో భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జెఎన్‌టియుఏ అనంతపురం విశ్వవిద్యాలయం విద్యార్థుల మేధా సంపత్తి, వికాసం, ఉపాధి భవితకు వెలుగులు ఇస్తూ నూతన సాంకేతిక ఆవిష్కరణలు, పారిశ్రామిక విప్లవాత్మక మార్పులకు నాందిగా నిలుస్తున్నట్లు బావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదే విధంగా బలగావి విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్‌లర్ బాల వీరారెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్దన్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవం సందర్భంగా 86,142 మంది విద్యార్థులకు డిగ్రీలు, 2021-22, 2022-23 సంవత్సరానికిగాను 71 మందికి పోస్టు గ్రాడ్యుయేట్, 67 మందికి అండర్‌గ్రాడ్యుయేట్, బంగారు పతకాలను అందించడం జరిగిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాసటగా తీర్చి దిద్దుతూ బోధనా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా నూతనంగా నిర్మించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌ను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి, ఉన్నత విద్యా మండలి సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జెఎన్‌టియు రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులతోపాటు బంగారు పతకాలు సాధించిన వారి కుటుంబీకులు హాజరయ్యారు. తమ పిల్లల గోల్డ్ మెడల్, పట్టాలను పొందిన ఆనందం విద్యార్థుల తల్లిదండ్రులు, వారి కుటుంబీకుల్లో సందడి నెలకొంది. సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

కాంగ్రెస్ గూటికి కడపల..?

మొదటిపేజి తరువాయి... వైసీపీని వీడాలని కడపలపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎన్నికల వేడి ఊపందుకున్న తరుణంలో ఓ మంచి నాయకున్ని, ప్రజాభిమానం ఉ న్న అతన్ని పార్టీ పట్టించుకోకపోవడం ఆ పార్టీకి నష్టమే అవుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ విషయం తెలిసానా కొందరు వైసీపీ నాయకులు కడపలతో మంతనాలు చేసినా అతను పార్టీ పట్ల సుముఖత వ్యక్తం చేయడం లేదని కడపల వర్గీయులు పేర్కొంటున్నారు. కడపల తండ్రి కెవి.రామకృష్ణరెడ్డి, న్యాయవాదిగా, హిందూపురం పార్లమెంట్ సభ్యులుగా రెండు పర్యయలు పని చేశారు. 1952 నుంచి 57 వరకు, 1957 నుంచి 62 వరకు కాంగ్రెస్ పార్టీ ఎంపిగా పని చేసి మూడోసారి పోటీ చేయలేదు. తన మేనమామ నీలం సంజీవరెడ్డి 1976లో రాష్ట్ర పతిగా పని చేశారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర, మరోపక్క దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు యూనివర్సిటీలో క్లాస్‌మీట్‌గా, రాజశేఖర్‌రెడ్డికి సమకాలికుడిగా గుర్తింపు ఉంది.

తండ్రి ఇచ్చిన గౌరవం తనయుడు ఎందుకు ఇవ్వడం లేదు....?

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉన్నంత కాలం కడపలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎక్కడ కనపడినా ఆప్యాయంగా పలకరించేవారు. ఆ చనువుతోనే కాంగ్రెస్‌లో ఉంటున్న కడపలకు తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీలోకి చేరారు. తండ్రి లాగానే తనయుడు కూడా తమకు రాజకీయంగా చేయూతనిస్తారన్న తలచారు. అయితే పార్టీలో చేరిన కొత్తలో చెప్పిన మాటలు రానురాను ఆచరణలో ఏ మాత్రం కనపడలేదు. చివరికి 5 సంవత్సరాలు పూర్తి అవుతున్నా గుర్తింపు ఇవ్వకపోవడంతో కడపల మోహన్‌రెడ్డి నిరాశకు లోనవుతున్నట్లు తెలిసింది. ఈ తరుణంలో అతని వర్గీయులు కూడా పార్టీని వీడాలని అతనిపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ గూటికి కడపల : దశాబ్దాలుగా వైఎస్ఆర్ కుటుంబంతో సంబంధాలు వీడలేక కడపల దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి తనయురాలు షర్మిల ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలి పదవి చేపట్టగానే వెంటనే కడపల ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తండ్రిబాటలో తనయుడు లేకపోయినా, కనీసం కూతురైనా ఆ బాటలో ఉంటుందన్న ఉద్దేశ్యంతో కడపల ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. షర్మిల పిసిసి బాద్యతలు చేపడితే ఆంధ్రప్రదేశ్‌లో పూర్వ వైభవం వస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే రాయలసీమ జిల్లాలోని పలువురు మాజీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు కర్ణాటక డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ ఆపరేషన్ ఆకర్ష్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ తరుణంలో కడపల

03ATP06_03ATP06.qxd 06-01-2024 PM 10:58 Page 1

వివాహానికి హాజరైన జడ్పి చైర్‌పర్సన్

కూడేరు, జనవరి 6 ప్రభాతవార్త

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న జడ్పి చైర్‌పర్సన్

మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలోని బోయ ఎర్రిస్వామి కనిష్ట పుత్రిక వనజ వివాహము అనంతపురంలోని విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్‌లో అనంతపురం నగరానికి చెందిన హర్షతో వివాహ మహోత్సవం జరిగింది. ఈ వివాహ మహోత్సవ శుభకార్యానికి అనంతపురం జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మాటతప్పని మడమతిప్పని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:

నూతన పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాటతప్పని మడమతిప్పని నేత దేశంలో ఎవరైనా ఉంరంటే అది ఏపి సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేన్నాని వైకాపా సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సోమలదొడ్డి ఎంపిటిసి లక్ష్మి,నాయకులు నాగరాజు, అంజనరెడ్డి, నాగార్జునరెడ్డి,రాయల్ సుబ్బు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన సమయంలో అవ్వతాతలకు,అక్కచెల్లెమ్మలకు,వికలాగులకు ఏడాదికి రూ.250 చోపున పెంచుతూ రూ.3వేలు అందిస్తాన్నాని చెప్పడం జరిగిందని చెప్పిన మాట ప్రకారం ఈ ఏడాది పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాటతప్పని మడమతిప్పని సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి నిశారన్నారు. పెంచిన నూతన పెన్షన్లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంత రూరల్ మండలంలో పండుగలా నూతనంగా పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా శనివారం సోమలదొడ్డి పంచాయితీలో నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్లను పెన్షన్‌దారులకు వలంటర్లీలతో కలసి పంపిణీ చేశామన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా ఏఓ నాగభూషణరెడ్డి

కూడేరు, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డిఎంకె భాష అనారోగ్య నిత్య ఆయన నెల రోజులపాటు సెలవు పెట్టడంతో ఏఓ నాగభూషణ్ రెడ్డిని ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా జిల్లా అధికారులు నియమించినట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదిన ఆడుదాం ఆంధ్ర మండల స్థాయిలో క్రీడా పోటీలు ఏర్పాటు చేయుచున్నట్లు ఆయన మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు క్రీడాకారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉన్నటువంటి క్రికెట్ క్రీడాకారులకు జాతీయ రహదారి ప్రక్కన కమ్మూరు దగ్గర ఏర్పాటు చేసినట్లు, అలాగే కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్ మండల ఎంపిడిఓ కార్యాలయం జరుగుతాయని, కావున ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు సంబంధించిన క్రీడాకారులు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

సిండికేట్ నగర్‌కు చేరిన అయోధ్య అక్షింతలు

అయోధ్య అక్షింతలను సిండికేట్‌నగర్‌లో ఊరేగిస్తున్న భక్తులు.

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:

అయోధ్య రామాలయం జనవరి 22న ప్రారంభించడంతో దేశంలోని అన్నీ గ్రామాలకు అయోధ్య అక్షింతలు పంపడం జరుగుతుంది అందులో భాగంగా అనంత రూరల్ మండలంలోని రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌కు చేరడంతో వాటీని భక్తులు గ్రామ పెద్దలతో కలసి అయోధ్య అక్షింతలు తీసుకవెళ్లి గ్రామంలో ఊరేగించి గ్రామంలోని ఇంటింటికీ పంచిపెట్టారు.

గవర్నర్ వస్తే అరెస్టు చేస్తారా.. ?

- నిర్బంధిస్తే వాస్తవాలు దాగవు.. సాకే హరి

రాప్తాడు, జనవరి 6 ప్రభాతవార్త

స్టేషన్‌లో సాకే హరి

గవర్నర్ వస్తున్నాడని అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన వాస్తవాలు దాచలేరని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ధ్వజమెత్తారు. శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకే సాకే హరిని మైనార్టీ కాలనీలోని తన నివాసం నుంచి రాప్తాడు ఎస్ఐ మునీర్ అహ్మద్ ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలోనే సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రపతి, గవర్నర్, సీఎం, ప్రజా ప్రతినిధులు వచ్చిన ప్రతిసారి ప్రజా సంఘాల నాయకులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని మండి పడ్డారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లాకు వస్తున్నారని మమ్మల్ని తీసుకొచ్చి పోలీస్ స్టేషన్‌లో బంధించడం సరికాదన్నారు. గవర్నర్ కలవడానికి సంఘాలకు కొంత సమయం కేటాయించి వినతి పత్రాలు అందజేసే విధంగా అధికారులు చొరవ చూపాల్సి ఉండేదని అలా కాకుండా మా గొంతు నొక్కుతూ ప్రజా సమస్యలను వినిపించకుండా అడ్డు కోవడం అన్యాయమన్నారు. ప్రజా పరిపాలన సక్రమంగా లేనందువలన వైఎస ఆర్‌సిపి నాయకులు ఇలా అడ్డగోలుగా అరెస్టులు చేస్తున్నారని వాపోయారు. వీరి వికృతి చేష్టలకు విసిగిపోయిన జనం వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎన్నికల ప్రచారం కూడా ప్రజల్లో తిరిగి చేసుకోలేక వైకాపా నాయకులు దాచి పెట్టుకోవాల్సిన పరిస్థితి తొందరలోనే వస్తుందన్నారు.

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం దారుణం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్ల సాధనకోసం గత కొన్ని రోజులుగా పోరాటాలకు చేస్తున్న అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దారుణం. గ్రామీణ ప్రాంతాల్లో తల్లి బిడ్డల సంరక్షణ కోసం రేయింబవళ్లు అందుబాటులో ఉంటూ పని చేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైంది కాదు. ఇలాంటి చిరుద్యోగులపై ఎస్మా లాంటి అ త్యంత కఠినాత్మక చర్యలు చేపట్టడం పాలకులకు మంచిది కాదని ఎంఈఎఫ్ జాతీయ అధనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉద్యోగ వర్గాలకు దూరం చేసుకోవడం వల్ల ప్రభుత్వానికి నష్టమే అన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించిన పాలక వర్గాలు కాలగర్భంలో కలిసిపోయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అందువల్ల తక్షణమే ఎస్మా ప్రయోగాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం బేషజాలకు వెళ్లకుండా అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు స్థలంను పరిశీలించిన ఎమ్మెల్యే,ఎపి ట్రేడ్ ప్రమోట్ కార్పోరేషన్ చైర్మన్

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:



స్థలంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,ఎపి ట్రేడ్ ప్రమోట్ కార్పోరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్

అనంత రూరల్ మండలం ఆలమూరు జగనన్న కాలనీ సమీపంలో ఏర్పాటు చేస్తున్న టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రాంతాన్ని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఎపి ట్రేడ్ ప్రమోట్ కార్పోరేషన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ బి.ప్రతాప్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు జగనన్న కాలనీ పక్కన 11.35 ఎకరాల భూమిని ఎపి ట్రేడ్ ప్రమోట్ కార్పోరేషన్‌కు అప్పగించారన్నారు. ఇక్కడ టెక్స్‌టైల్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇక్కడ అవసరమైన షెడ్లు,ఇతర మౌళిక వసతులు కల్పించనున్నారు.జగనన్న కాలనీ సమీపంలో టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే ఆలోచన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చిందని ఎందుకు ఈ ఆలోచన వచ్చిందంటే కాలనీల్లో నివసించే ప్రజలకు ఆర్థిక ఆదాయ మార్గాలు చూపించాలనే ఉద్దేశ్యంతోనే ఈవిధంగా చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జగనన్న కాలనీల్లో ఇదే విధంగా టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ భూములను అభివృద్ధి చేసి వనరులు సమకూర్చుతామన్నారు.వారంలో భూమిపూజ చేస్తామన్నారు.

సరెండర్ అయిన ప్రిన్సిపాల్ పోస్టింగ్ మార్పు...!

- ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం గిరిజన బాలికల రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్జేనాయక్ మహిళా ఉద్యోగులను వేధిస్తున్నారని, విద్యార్థినీలతో ఇంట్లో పనులు చేయిస్తున్నారని రాత పూర్వకంగా ఉద్యోగులు ఫిర్యాదులు చేయడంతో జిల్లా కలెక్టర్ స్పందించారు. ఐసిడిఎస్ పిడి, డిటిడబ్ల్యూవోలతో విచారణ చేయించారు. విచారణలో ఆ ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలు వాస్తవము అని తేలడంతో అతన్ని జిల్లా కలెక్టర్ రాష్ట్ర గిరిజన గురుకుల రెసిడెన్సియల్ స్కూల్స్ కార్యాలయానికి సరెండర్ చేయడం జరిగింది. ఆ ప్రిన్సిపాల్ తనను వివిధ రకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని ఓ మహిళా ఉద్యోగి అనంతపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో గత నెల 24న ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఆ ప్రిన్సిపాల్స్ ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులను తప్పుదావ పట్టించి తిరిగి అదే స్కూల్లోనే పోస్టింగ్ ఉత్తర్వులు తెచ్చుకోవడంపై ఈనెల 4న వార్త దినపత్రికలో సరెండర్ అయిన ప్రిన్సిపాల్‌కు అదే స్కూల్లో పోస్టింగ్...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. అదే రోజు ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మెన్ సాకే హరి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ప్రజా సంఘాలు ఆందోళన, పత్రికలో కథనాలు వచ్చిన విషయంపై ఉన్నతాధికారులు స్పందించారు. మహిళా ఉద్యోగులను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌కు అనంతపురం గిరిజన బాలికల రెసిడెన్సియల్ స్కూల్లో పోస్టింగ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి తిరిగి ఆయనకు బుక్కరాయసముద్రం గిరిజన బాలుర రెసిడెన్సియల్ స్కూల్‌లో పోస్టింగ్ ఇస్తూ ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్‌ను నంద్యాల జిల్లా శ్రీశైలం ఏపిటిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలకు బదిలీ చేశారు. అనంతపురం గిరిజన బాలికల రెసిడెన్సియల్ స్కూల్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా తనకల్లులో జెఎల్‌గా పనిచేస్తున్న పార్వతిని నియామించారు. ఆ ప్రిన్సిపాల్‌కు మరొక స్కూల్లో పోస్టింగ్ ఇవ్వడంపై ప్రజా సంఘాలు, పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ సభలపై ప్రజా ప్రతినిదులకు సమాచారం ఇవ్వండి : ఎంపిపి యోగేశ్వరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి , హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పనుల నిర్వహణకు నిర్వహిస్తున్న గ్రామ సభలు సమాచారం స్థానిక ప్రజా ప్రతినిదులు సర్పంచులు, ఎంపిటిసిలకు ముందురోజే తెలపాలని ఎంపిపి యోగేశ్వరి తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వారికి ఉపయోగ పడేలా చూడాలన్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పశువైద్య శాఖ అధికారి మాట్లాడుతూ.. రైతులకు సబ్సిడిపై పాడి షెడ్ల నిర్మాణం మంజూరు చేస్తున్నట్లు ఉపాధిహామీ పథకం ద్వారా గడ్డి పెంచుకునేందుకు రైతులకు ఉచితంగా విత్తనాలు, పెంచేందుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం బరిస్తుందని కావున మండల వ్యాప్తంగా పాడి ఆవులను పెంచుకుంటున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరసింహరాజు మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మిడ్డే మీల్స్ చేసే వారికి పాత్రలను ప్రభుత్వం సప్లై చేసిందని విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. రానున్న సంవత్సరం అమ్మఒడి లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలకుమారి, వైస్ ఎంపిపి విజయ, సర్పంచులు పి.జలాలపురం తరిమెల రాజమోహన్‌రెడ్డి, సోదనపల్లి సర్పంచు గో పాల్‌రెడ్డి, శింగనమల సర్పంచు నాగమునెమ్మ, గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ, లోలూరు ఎంపిటిసి మొరార్జీ, ఏపిఓ శ్రీదేవి, ఈఓఆర్డి మురళీకృష్ణ, సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఏఈఓ అక్కమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శిలు, ఎంపిటిసి ఉమా, కోఆప్షన్ మెంబర్ అలీ, తాండా ఎంపిటిసి మూడ్ అంజినమ్మ, విఆర్ఓ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి భారీగా చేరికలు

- కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



టీడీపీలో చేరుతున్న వారికి కండువాలు వేస్తున్న ప్రభాకర్‌చౌదరి

టిడిపిలోకి భారీగా వైసీపీ నుంచి చేరికలు ప్రారంభమయ్యాయి. శనివారం తెలుగుదేశం అర్బన్ పార్టీ కార్యాలయంలో నారాయణపురం పంచాయితీ వైసీపీ కార్యకర్తలు 20 మంది తెలుగుదేశ ంపార్టీలోకి చేరారు. వరాఇకి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని పారద్రోలడానికి కలిసివచ్చే అందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. ఇటీవలే నగరానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులతోపాటు, పలువురు నాయకులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలోకి చేరన్నారు. పార్టీలోకి చేరిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, ముక్తియార్, అజీజ్, జేయం బాషా, నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, వెంకటలక్ష్మి, శిరిసాల రాంబాబు పాల్గొన్నారు.

గిరిజన శంఖారావం విజయవంతం చేద్దాం

- గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్

గిరిజన శంఖారావంకు తరలి వెళ్తున్న గిరిజనులు

శింగనమల, జనవరి 6 ప్రభాతవార్త

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నేడు జరిగే గిరిజన శంఖారావం సభకు మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలోని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు డి.భాస్కర్‌నాయక్, శింగనమల మండల అధ్యక్షులు భాస్కర్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణనాయక్, విజయ్‌కుమార్ నాయక్, సుమతి భాస్కర్‌నాయక్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రవికుమార్ నాయక్ తదితరులు బయల్దేరి వెళ్లారు.

శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుందుబి

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఏజిఎం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

డిసెంబర్ నెలలో నిర్వహించిన ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షల ఫలితాల్లో అనంతపురం జోన్‌కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధిక సెలక్షన్లతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుప చేసిన అభినందన కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. కచ్చితమైన పాఠ్యప్రణాళిక, నిష్నాతులైన ఉపాధ్యాయుల, ప్రణాళిక బద్ధమైన శిక్షణ ఇ వ్వడం వలన శ్రీ చైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా నిలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, తబస్సుమ్, వెకంటేష్, సమీనాఖాన్, కలందర్, పర్వీన్‌ఖాను, నేత్రావతి, శాంత శ్రీదేవి, ఇర్షాద్, ఈరేష్, రాజేష్, నారాయణస్వామి, బాబు, సత్యనారాయణ, హరిత, నవీన్, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, రోహిణి, కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణ్, డీన్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర

- డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

క్రీడాకారులతో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త

క్రీడాకారులకు ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని 13వ డివిజన్‌కు చెందిన క్రికెట్ టీం సభ్యులకు క్రికెట్ కిట్లను డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో ప్రతిభ కలిగిన క్రీడాకారులు సరైన ప్రోత్సాహం, సరైన వేదిక లేక వెలుగులోకి రావడం లేదన్నారు. అలాంటి క్రీడాకారుల సామర్థ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు వేదికగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిలుస్తోందని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జెఎన్‌టియుఏ స్నాతకోత్సవానికి విచ్చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జేఎన్‌టియుఏ అతిథి గృహంకు శనివారం తొలుత విచ్చేశారు. అక్కడ రాష్ట్ర గవర్నర్ జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ, ఎంపి తలారి రంగయ్య, కలెక్టర్ గౌతమి, నగరమేయర్ వసీం, డిఐజి అమ్మిరెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, విసి రంగ జనార్ధన్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి రాష్ట్ర గవర్నర్ గౌరవందనం స్వీకరించారు. స్వల్ప విరామం అనంతరం జెఎన్‌టియుఏ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు.

నగరమంతా కంపు కొడుతోంది

- పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

- జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న టిసి వరుణ్

పారిశుద్ధ్య మున్సిపల్ కార్మికులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో నగరంలోని ఏ వీధి మలుపు చూసినా చెత్త కుప్పలతో దర్శనమిస్తోందన్నారు. ఫలితంగా నగరమంతా కంపు కొడుతోంది. సిఎం జగన్ మోహన్‌రెడ్డి అసమర్థ పరిపాలనకు కొండలుగా పేరుకపోతున్న చెత్త కుప్పలే నిదర్శనమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు పేరుకపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, రోగాలు ప్రబలుతున్నాయని తెలిసిన ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గపు చర్యన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేని మంత్రులు నామమాత్రపు చర్చలతో కార్మికులకు న్యాయం జరగడంలేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కలగచేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మెరుగైన పారిశుద్ధ్యం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనసేన ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

సమ్మెపై ఎస్మాప్రయోగించడం క్రూరత్వం

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 6,ప్రభాతవార్త

వి.రాంభూపాల్

అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం-2 జారీ చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే జిఓను ఉపసంహరించి,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.26 రోజులు శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మాపట్టం పరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ఈ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖాతరు చేయని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూరచట్టాల ద్వారా అణచివేయాలని చూడడాన్ని ప్రజాతంత్రవాదులందరూ ఖండించాలని కోరారు.అంగన్వాడీలకు ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎమర్జెన్సీ కాలం నాటి నల్లచట్టం ఎస్మాను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడంతో పాటు,సమ్మె కాలనికి జీతాల్లో కోత విధించడం అత్యంత దుమ్మార్గం, న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరం. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు,ప్రజా సంఘాలు, పార్టీలు,ప్రజా తంత్ర వాదులు ఖండించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా నిలబడవలసిందిగా ప్రజలను కోరారు.

12వ పిఆర్‌సి కమిషన్ ఏమి చేస్తోంది..?

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల వేతనాలకు సంబంధించి 12వ పే రివిజన్ కమిషన్ ఏర్పాటు కాబడి 5 నెలలు గడుస్తున్నా ఉద్యోగులతో సమావేశాలు, జిల్లా పర్యటనలు చేయకుండా ఏమి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ విమర్శించారు. ఉద్యోగులకు జులై 2023 నుంచి 12వ పిఆర్‌సి అమలు చేయడం కోసం డాక్టర్ మన్మోహన్ సింగ్ చైర్మన్‌గా జులై 2023లో వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. 12వ పిఆర్‌సి క మిషన్ ఏర్పాటు కాబడి 5 నెలల గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగ సంఘాలతో చర్యలు జరపకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. 11వ పిఆర్‌సిలో

04ATP13_04ATP13.qxd 06-01-2024 PM 10:59 Page 1

కేంద్ర ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలి

అర్హులైన వారు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా చూడాలి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్

సభను ఉద్దేసించి ప్రసంగిస్తున్న గవర్నర్, సమావేశంలో పాల్గొన్న గవర్నర్

జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా కలెక్టర్

బుక్కరాయసముద్రం జనవరి 6 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వంద్వారా అమలవుతున్న ముఖ్యపథకాలు,కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియాలని రాష్ట్రగవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పేర్కొన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీ తలారి రంగయ్య,జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి,జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గే,శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,డిపీఓ ప్రభాకర్‌రావు తదితరులు హాజరైనారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లడుతూ అర్హులైన ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలను పొందేలా సాదికారత కల్పించాలన్నారు.ప్రజలకు మరింత చేరువుగా వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల లక్ష్యం,గరీభ్ కల్యాణ్ దేశ్‌కా కల్యాణ్ నినాదంతో సానుకూల మార్పు ద్వారా పౌరులను శక్తివంతం చేయడం, పేదలకు సేవ చేయడం సమాజంలోని అట్టడుగు వర్గాలను గౌరవించడం,ప్రాథమిక మౌలిక సదుపాయాలను సృష్టించడం అన్నారు.పేదలు దేశంలోని 80కోట్లు మందికి పైగా పౌరులకు ఆహార భద్రత కల్పించడం, బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడం హక్కులను కాపాడడం దివ్యాంగులకు సాదికారత కల్పించడం గిరిజనులను సర్వతోముఖాభివృద్ధికి హామీ ఇవ్వడం, గృహాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఒకసారి ఇలా అన్నారుని ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ కావచ్చు,లేదా పేద ప్రజలకు విద్యుత్,నీరు,మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించే పథకాలు ఇవన్నీ అట్టడుగు స్థాయిలో విప్లవాన్ని తీసుకొచ్చాయి.ఈ పథకాలు గౌరవం భద్రతా భావంతో దేశంలోని పేదలలో అత్యంత పేదవారు అని అన్నారు.అర్హత ఉన్నవారికి ప్రయోజనాలు విస్తరించబడ్డాయని ప్రదానమంత్రి స్వానిధి కార్యక్రమం కింద వీధి వ్యాపారులకు పూచికత్తు రహిత రుణాలు,నైపుణ్యం కలిగిన వారికి రూ,3లక్షలవరకు తాకట్టు రహిత రుణాలు అందించబడుతాయన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమం కింద 18 సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు,వన్ నేషన్ వన్ రేషన్‌కార్డు ద్వారా దేశవ్యాప్తంగా రేషన్‌కు ఎటెవంటి అవాంతరాలు లుకుండా యాక్సెస్ పీఎం గరీబ్ కళ్యాణ అన్న యోజన కింద ఉచిత ఆహార ధాన్యాలు పంపిణీచేయబడ్డాయన్నారు.దేశంలోని పట్టణ,గ్రామీణప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వివిధ రకాల అమలు ద్వారా గణనీయమైన మార్పు తీసుకరాబడిందన్నారు.

రైతులు ఆదాయాలను రెట్టింపు చేసే లక్ష్యంతో భారతప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వ్యవ సాయం ఖర్చులు తగ్గించడం విత్తనం నుంచి మార్కెట్ వరకు రైతులకు ఆదునిక సౌకర్యాలు కల్పించడం వంటీ అంశాలకు ప్రాధాన్యత ఇస్తానన్న మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాటలను ఇక్కడ గుర్తు చేసుకోవడం సముచితమని మా ప్రభుత్వం నప్రధానమంత్రి కిసాన్ యోజన కింద రైతులకు 3సమాన వాయిదాలతో సంవ త్సరానికి 6000 విడుదల చేయబడుతుందన్నారు.దీని కింద ఇప్పటివరకు 11.8 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు.చిన్న,సన్నకారు రైతులు ప్రధానమంత్రి ఫసల్ కింద పంట నష్టం లేదా నష్టానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.పీఎం కిసాన్ లబ్దిదారులకి కిసాన్ క్రెడిట్ కార్డ్‌లు జారీ చేయబడుతాయన్నారు.నాబార్డుతో రూపొందించిన మైక్రో ఇరిగేషన్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంతో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద నీటివినియోగసామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో బిందు స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థలు అందించబడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అదికారులు,మండల ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకొన్న విప్ కాపు రామచంద్రరెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు

బ్రహ్మసముద్రం జనవరి 06 ప్రభాతవార్త,

మండలంలోని కపటనింగనపల్లి గ్రామంలోవున్న అంనేయస్వామి కార్తీకం ఉత్సవాల సందర్భంగా రాయదుర్గం యంయల్ఎ కాపురామచంద్రారెడ్డి కుటుంభసమేతంగా స్వామివారిని దర్శించుకొని స్వామివారి రథోత్సవంలో పాల్గోన్నారు.వైసీపి అధిస్టానంతో తనకు పార్టీటికేట్ కోసం ప్రయత్నించి వైసీపి వీడి ప్రత్యన్మయంగా ఇండిపెండెంట్ లేదా ఏపార్టీ తరుపునైనా పోటీచేస్తానని ప్రకటించిన మరునటిరోజే కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రంలోని కపటనింగనపల్లిలో అడుగుపెట్టిన కాపు రామచంద్రారెడ్డి వెంట మండల జడ్‌పిటీసి ప్రభావతి,సింగల్‌విండో అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లి రామాంజినేయులు,రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి,గుండిగానిపల్లి అశోక్‌రెడ్డి,భైరవానితిప్ప సర్పంచ్ శెట్టిగారి మంజునాథ,ఎంపిటీసి నగేష్,పడమటి కోడిపల్లి సర్పంచ్ మమత భర్త గంగాధర,బ్రహ్మసముద్రం మధు తదితరులు వైసీపి కార్యకర్తలు,కాపు కులస్తులు పెద్దఎత్తున కాపువెంట అంజనేయస్వామి వారిని దర్శించుకొన్నారు.

కౌంటింగ్‌రూమ్, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పరిశీలిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని నాయనపల్లి గ్రామ సమీపంలో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లను, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వభారత్, జిల్లా ఎస్‌పి మాధవరెడ్డిలు శనివారం పరిశీలించారు. ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్, స్ట్రాంగ్ రూముల కోసం గదులను పరిశీలించారు. ఏఏ గదులు అనుకూలంగా వున్నాయో వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. పాఠశాల గదుల్లో కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో వారు లేపాక్షి తహశీల్దార్ బాబు, డిటి కుమారస్వామిరెడ్డిలను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు ఏఏ గదుల్లో ఏర్పాటు చేయాలో సూచించారు. కౌలింగ్ సమయంలో ఎవరెవరు ఎక్కడ కూర్చోవాలో వారికి ఎటువంటి ఏర్పాటు చేయాలో వివరించారు. హిందూపురం, మడకశిర, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, సోమందేపల్లి తహశీల్దార్ సురేష్‌బాబు, డిఎస్‌పి కంజాక్షన్, హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, లేపాక్షి ఎస్ఐ గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూరల్ గ్రామాలకు తుంగభద్ర జలాలు అందిస్తున్నా

పైపులైన్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

పైపులైన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల గ్రామాల ప్రజలకు ఎన్నికల సమయంలో తుంగభద్ర జలాలు అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం పాపంపేట,కక్కలపల్లి కాలనీ,కురుకుంట, కామారుపల్లి, చిన్నంపల్లి, రాచానపల్లి పంచాయితీలకు తుంగభద్ర జలాలు అందిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అనంత రూరల్ మండలం చిన్నంపల్లి సమీపంలో శనివారం పైపులైన్ పనులకు నాయకులతో కలసి ఆయన భూమిపూజచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు మండలం నుంచి రూరల్ మండలం పాపంపేట వరకుజరిగే పైపులైన్ పనులకు సంబందించి చిన్నంపల్లి పంచాయితీ సమీపంలో భూమి పూజచేయడం జరిగిందన్నారు.రూ.54 కోట్లు,41 కోట్లు మొత్తం 95 కోట్లతో ఆత్మకూరు,రూరల్ మండలం రెండు ప్యాకెజీల కింద పనులు జరుగుతున్నాయన్నారు.మార్చి నెలాఖరుకు పీఏబిఆర్ నుంచి ఆత్మకూరుకు అక్కడి నుంచి పాపంపేట వరకు నీళ్లిస్తామని సమీపంలో ఉండే ఓవర్ హెడ్ ట్యాంక్‌లు,సంపులకు కనెక్షన్లు అందివ్వడం జరుగుతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎన్నికలకు ముందే నిలబెట్టుకుంటున్నామన్నారు. ఎంపిపి వరలక్ష్మి,మండల కన్వీనర్ రాధమ్మ ధనుంజయ యాదవ్,బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డే శ్రీనివాసులు,కార్మిక విభాగ రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే లింగమయ్య,జెసిఎస్ కన్వీనర్ శ్యాంస్వర్‌శాస్త్రి,యూత్ కన్వీనర్ కిరణ్‌కుమార్‌రెడ్డి,ముస్లిం,మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ రఫి,మాజీ యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, నాయకులు వెంకటరాముడు,పెద్దన్న,లక్ష్మిరెడ్డి, ముస్తాఫా,మున్నా, వెంకటేష్‌నాయక్,నిఖీల్ యాదవ్,కురుకుంట ఉప సర్పంచ్ మాధవరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి గెలిపించండి

ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపాలన అందించిన సంక్షేమసారథి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆదరించి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని మాల్యవంతం పంచాయితీలోని వెంకటగారిపల్లి, అనంతసాగరం, చీమలనాగేపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుండి అందిన లబ్ధిని వివరించారు. ఇంతటి సంక్షేమపాలనను అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని, వాటిని అమలు చేసిన తనను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ప్రజల నుండి సమస్యలను అడిగితెలుసుకుని వాటినిపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఆయా గ్రామాలకు వచ్చిన ఎంఎల్ఏకు స్థానిక నాయకులు ఘణస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బగ్గిరి త్రివేణి, వైస్ ఎంపిపిలు సాకే పార్వతి, వెంగళరెడ్డి, నమండల కన్వీనర్ జయరామిరెడ్డి, మాజీకన్వీనర్‌బయపరెడ్డి,సచివాలయాలకన్వీనర్ నాంభూపాలరెడ్డి, కమతం ఈశ్వరయ్య, ప్రతాప్‌రెడ్డి, అనంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆదెప్ప, వెంకటేషులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ సమీపంలోని సర్కిల్లో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ సరసింహారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జరగనుంది. విగ్రహావిష్కరణకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహం ఆవిష్కరణ తరువాత రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అభిమానులు హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రుద్రంపేట పంచాయితీలో పండుగలా పెన్షన్ల పంపిణీ

- జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందాం.- ఫించన్ల పంపిణీలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.

ఫించన్‌దారులకు ఫించన్ పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు.

అనంతపురం రూరల్,జనవరి06ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల జీవితాల్లో ఆనందం నింపడానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగానే వైఎస్సార్ ఫింఛన్ల కానుక రూ.3 వేలకు పెంచారని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ ఆధ్వర్యంలో వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఫింఛన్ల మహోత్సవ కార్యక్రమంను ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా నిర్వహించారు.ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వతాతలకు,అక్కచెల్లెమ్మలకు, వికలాగులకు ప్రతి సంవత్సరం రూ.250 పెంచుతూ ఫింఛన్‌ను రూ.3వేలకు పెంచుతానని మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాట తప్పని మడమతిప్పని నాయకుడుగా నిలిశారన్నారు.టిడిపి పాలనలో రుద్రంపేట పంచాయితీకి 1086 ఫించన్లు మాత్రమే పంపిణీ చేసేవారని కాని జగన్‌మోహన్ ప్రభుత్వం వచ్చిన తరువాత 55 నెలల్లో వాటీని రెట్టింపు చేయడంతో పాటు మళ్ళీఇప్పుడు నూతనంగా 44ఫించన్ల మంజూరు చేసి ఫింఛన్‌దారులకు అందివ్వడం జరుగుతుందన్నారు. రుద్రంపేటలో రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కోసమే రూ.38 కోట్ల వరకు ఖర్చుచేయడం జరిగిందన్నారు. పంచాయితీలో రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఫిర్యాధులు వస్తున్నాయని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. డీలర్లు సక్రమంగా ప్రజలకు రేషన్ బియ్యాను పంపిణీ చేయాలని సక్రమంగా పంపిణీ చేయకపోతే ప్రజలు నాకు పోన్ చేయాలన్నారు. అనంతరం పంఛన్ దారులకు ఫింఛన్లు పంపిణీ చేసి సిఎం చిత్రపటానికి ఫించన్‌దారులు,నాయకులతో కలసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి,జెడ్‌పిటిసి చంద్రకుమార్, ఎంపిటిసిలు,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు, వలంటర్లీ,ఫించన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

నూతన పెన్షన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశపు భవనంలో శనివారం ఎమ్మెల్యేకేతిరెడ్డి పెద్దారెడ్డి అర్హులకుమంజూరైన నూతనపెన్షన్లను పంపిణీచేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల్లోవిశ్వాసాన్ని కలిగించేలా దేశంలోని ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత వున్నా పెన్షన్లు మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ఇబ్బందులు పెట్టడాన్ని స్వయంగా తెలుసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మానవత్వాన్ని కనబరుస్తూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోనే విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటూ పెన్షన్ మొత్తాన్ని ఏటేటా పెంచుకుంటూ ఈ జనవరి నుండి 3 వేల రూపాయల చొప్పున పంపిణీ చేశారని, తాను ఇచ్చిన మాట అమలు చేసి చూపించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ లక్ష్మినారాయణ, మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, కాసా చంద్రమోహన్, సర ్పంచు పండు అనురాధ, తలారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టినిల్లు బళ్లారి..మెట్టినిల్లు గుంతకల్లు

- సామాన్య కార్యకర్తగా ప్రజాసేవ చేస్తా - వైసిపి ఎంపి అభ్యర్థి శాంతమ్మ

పుష్పగుచ్చం అందచేస్తున్న వేణురెడ్డి ,

శుభాకాంక్షలు చెబుతున్న ఆర్‌కె ఖలీల్

హిందూపురం, జనవరి 6 ప్రభాతవార్త

వైసిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ తొలిసారిగా శనివారం హిందూపురంకు వచ్చారు. స్థానిక ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడారు. సామాన్య కార్యకర్తగా ప్రజలకు అందుబాటులో వుంటూ ఇక్కడే ఇళ్లు తీసుకుని నివసిస్తానని శాంతమ్మ వెల్లడించారు. తన పుట్టినిల్లు బళ్లారి, మెట్టినిల్లు గుంతకల్లు అన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగనన్న పాలనలో మహిళలకు, వెనుకబడిన వర్గాలకు, మైనార్టీలకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసిలు అయిన జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, మంత్రి ఉషశ్రీచరణ్, ఎంఎల్‌సి మంగమ్మలకు సిఎం ఉన్నత స్థానం ఇచ్చారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పెద్దల సహకారంతో ప్రచారం ప్రారంభిస్తానన్నారు. కాగా వైసిపి ఇన్‌చార్జ్ దీపిక కార్యాలయానికి పెద్దసంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలిరాగా వారితో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ భర్త, వైసిపి నాయకులు ఆర్‌కె ఖలీల్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వాల్మీకి లోకేష్, ముద్దు రంగప్ప, రాజేష్‌యాదవ్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అదేవిధంగా తెలుగుతల్లి, శ్రీవాల్మీకి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వాల్మీకి సంఘం కార్యాలయానికి వెళ్లి కులస్తులతో ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మీపైన నమ్మకంతో ఇక్కడికి వచ్చానని తనకు మద్దతు ఇవ్వాలని కోరగా తమ సహకారం పూర్తిగా వుంటుందని వారు హామి ఇచ్చారు.

ప్రజాప్రతినిధులు, నాయకులు

జెఎన్‌టియులో టాపర్లకే టాపర్‌గా నిలిచిన గేట్స్ విద్యార్థిని అపర్ణ

-గవర్నన్ చేతుల మీదుగా బంగారు పతాకాన్ని అందుకున్న విద్యార్థిని

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త

కృషి, పట్టుదల, దీక్షతో ఏదైనా సాధించవచ్చని గుత్తిలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని సాయిఅపర్ణ నిరూపించింది. జెఎన్‌టియు పరిధిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రకటిం చగా ఈ విద్యార్థిని బంగారు పతకం పొందుతూ వారిలోనే టాపర్లకు టాపర్‌గా నిలిచింది. కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఆమె విద్యను అభ్యసించింది. యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవంలో భాగంగా యూనివర్సిటీ పరిధిలోని 79 ఇంనీరింగ్ కళాశాలలు, 39 ఫార్మసి, 23 ఎంబిఎ కళాశాలలు వున్నాయి. వాటిలో ఆయా బ్రాంచ్‌ల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రకటించారు. 93.26 శాతంతో సాయిఅపర్ణ బంగారు పతకం సాధించి యూనివర్సిటీ పరిధిలోనే టాపర్‌గా నిలిచింది. శనివారం ఆమె రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని స్వీకరించింది. 2022-23 బ్యాచ్‌కు చెందిన కళాశాల పూర్వపు విద్యార్థిని ఈ ఘనత సాధించడం పట్ల గేట్స్ కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ వికె వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయతో పాటు సిబ్బంది అభినందించారు. విద్యార్థిని ప్రదర్శించిన ప్రతిభను తోటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని వారు ఆకాంక్షించారు.

బంగారు పతకాన్ని గవర్నర్ చేతుల మీదుగా అందుకుంటున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తా

- మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావడం ఖాయం - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

అనంతపురం, జనవరి 6 ప్రభాతవార్త బ్యూరో

రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సిపిని గెలిపించేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పిలుపునిచ్చారు. అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్తగా ప్రకటించిన తర్వాత మొదటిసారి ఆయన పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఉంచిన ఏ బాధ్యత అయినా నెరవేర్చేందుకు తాను కృషి చేస్తానని ఆయన అన్నారు. సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షల మేరకు ప్రతి వైసీపీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి పార్టీ గెలుపు ఖాయమని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు సీసెం అవుతారని, అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకెళ్తుందని శంకర్‌నారాయణ అన్నారు. అనంతపురంకి వచ్చిన సందర్భంగా శంకర్‌నారాయణకు పార్టీ కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ వైసీపీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏపి ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, ఎస్సీ సెల్ నాయకులు ఓబులేసు తదితరులు స్వాగతం పలికారు. బొకెలిచ్చి అభినందించారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెనుకొండ మాలగుండ్ల శంకర్‌నారాయణ